నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం 27 ఆగస్టు 2023

ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఇంచార్జీగా జహీర్ అక్తర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఇన్ చార్జీ గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్లా సోహైల్ నియామకపత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి: జిల్లాలో కాంగ్రెస్ మైనార్టీ విభాగాన్ని మరింతగా పటిష్ఠం చేస్తామని తెలిపారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో నూతన కాంగ్రెస్ మైనార్టీ కమిటీలను తన అనుమతితో నియమకాలు చేపట్టాలని కోరారు. ఏకపక్షంగా మైనార్టీ కమిటీలను ప్రకటిస్తే వాటిని రద్దు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ మైనార్టీ విభాగంలో పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులకు కమిటీ పదవుల్లో సముచితస్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు.



ఏ నిమిషానికి ఏమి జరుగునో..

- పదవులు రాకుంటే పార్టీ మారడమే తరువాయి
- పార్టీలు ఏదైనా పదవులే ముఖ్యం
- హామీలు ఇచ్చి విస్మరిస్తే ఎదురు తిరగడం ఖాయం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపీలలోని నాయకులు జంపు జిలానీలు



ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్న పాత పాట ఆధునిక రాజకీయ పార్టీలకు సరిగ్గా సరిపోతుంది. మొన్న ఒక రాజకీయ పార్టీ నిన్న మరోపార్టీలో చేరి నేడు ఇంకో పార్టీలో కండువా కప్పుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. సిద్ధాంతాలు ప్రజల పట్ల నిబద్ధత వంటివి ఏవి చూడడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అవకాశాలు రాకపోతే పార్టీలు మారడం పరిపాటిగా మారింది. బీజేపీ ,బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకవైపు క్రికెట్ల కేటాయింపులో క్షణం తీరిక లేకుండా ఉండగా మరోవైపు అవకాశాలు రాని రాజకీయ నాయకులు మరో రాజకీయ పార్టీలో చేరి సవాళ్లు విసురుతున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు మరో మూడు నెలలు ఉండగానే అప్పుడే ప్రచారం హో రెత్తుతుంది. ప్రధానంగా బీఆర్ఎస్ లో ఉన్న అనేకమంది నాయకులు 2023 డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో అవకాశం వస్తదనుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే తమ పార్టీలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించారు. సిట్టింగులకే సీట్లు ఇవ్వడం చేత తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పార్టీ కోసం సేవలు చేసిన వారు ఇప్పుడు అవకాశంలు లేక ఇతర రాజకీయ పార్టీల వైపుమొగ్గు చూపుతున్నారు. ఇప్పటికిప్పుడు పార్టీ మారకపోయినా అదును చూసి ఎక్కువమంది నాయకులు అధికార పార్టీని వీడే అవకాశాలు ఉన్నాయని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

అయితే అధికార పార్టీ కావడం చేత ఎమ్మెల్సీలు కార్పొరేట్ పదవులు ఇతర గౌరవప్రదమైన ఏదైనా అవకాశం వస్తుందేమోనని ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే కాంగ్రెస్లో చేరిన రంగినేని అభిలాష్ రావ్ కొల్లాపూర్ కేంద్రంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ వచ్చారు. అంతకు ముందు ఆయన బీఆర్ఎస్ లో ఉంటూ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశాడు. కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశలో ఉన్న సమయంలో పార్టీలోకి వచ్చి కొత్త ఉత్తేజాన్ని నింపారు. ఆ తర్వాత జగదీశ్వరరావు జూపల్లి కృష్ణారావు లుపార్టీలో చేరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల నియంతృత్వ విధానాల వల్ల మరోసారి పార్టీకి దూరం కావలసి వచ్చింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం పది రోజుల్లో తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని చెబుతున్నారు.

మహబూబ్‌నగర్ ఎన్పి వెంకటేష్ ఏడాది క్రితమే కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకటేష్ కు అన్ని సామాజిక వర్గాల మద్దతు ఉంది. మొన్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో మహబూబ్‌నగర్ నుండి వెంకటేష్ పేరు లేకపోవడం పట్ల ఆయన తీవ్ర కలత చెందారు. చేసేది లేక సొంత గూడు అయినా కాంగ్రెస్లో చేరి కండువా కప్పుకున్నారు. ఇంకా ఇటువంటి నాయకులు ఉమ్మడి జిల్లాలో అనేక మంది ఉన్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లో టిఆర్ఎస్ కాంగ్రెస్ నుండి ముగ్గురికి పైగా పోటీపడుతున్నారు. ఇద్దరికీ అవకాశం వస్తే మిగతా నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గాను లేక పార్టీ మారే పరిస్థితిలో రానున్నాయి. ఇంకా అచ్చంపేటలో నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్ ప్రసాద్ కొల్లాపూర్ లో సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికి అవకాశం రాలేదు. వీరు రాజకీయ భవిష్యత్తుపై పునరాలోచనలో పడ్డారు.

గద్వాల నారాయణపేట మక్తల్ నాగర్ కర్నూల్ లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. నాగర్ కర్నూల్ లో ఎమ్మెల్సీ కుమారుడు రాజేష్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే టికెటును ఆశించారు. స్థానిక ఎమ్మెల్యే కనపరుస్తున్న వివక్షపై ఆయన అనేకసార్లు విమర్శలు చేశారు. అభ్యర్థుల ఎంపిక నామినేషన్ల గడువు వచ్చేసరికి ఇంకెంతమంది పార్టీలు మారుతారో అని చర్చ జరుగుతుంది.

మేము ఆశాజీవులం

సుంకి రడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కల్వకుర్తి నియోజకవర్గంమేము ఆశాజీవులం. కల్వకుర్తి టికెట్ కోసం చివరిదాకా ఆగుతాం. ఎన్నికలకు ముందే ఐక్యత ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు చేశాం. మునుముందు సేవలను విస్తృతపరచడానికి ఎమ్మెల్యే పదవిని ఒక వేదికగా ఉంచుకోవా లనుకున్నాం. అధిష్టానానికి టికెట్ కోసం అభ్యర్థన చేసుకున్నాం. అవకాశం ఇస్తే మంచిదే. ఏ కారణం చేతనైనా టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా నైనా పోటీ చేయడం ఖాయం.

నిరుద్యోగులను నిరాశ పరిచిన డీఎస్సీ ప్రకటన

- 42 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాష్ట్రంలో టీచర్ పోస్టుల డీఎస్సీ ప్రకటన నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి జి. హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పలువురు నిరుద్యోగులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2022, మార్చి 13న సీఎం కేసీఆర్ అసెంబ్లీలో 13,086 టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారని, కాని ఇప్పుడు 5089 పోస్టులను మాత్రమే భర్తీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో కేవలం 586 పోస్టుల్లో 5శాతం నాన్లో కలుక్కు పోగా మిగతా 550 పోస్టులు ఉన్నాయని, కాని 80 వేల మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. ఇంత తక్కువ పోస్టులు ప్రకటిస్తే నిరుద్యోగులకు ఏ విధమైన న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైమరీ స్కూళ్లలో ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండాలని, అందువల్ల 42 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

పేదల శ్రేయస్సు కోసమే బీఆర్ఎస్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ -మహమ్మదాబాద్

పేదల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సమక్షమ పథకాలు అమలు చేస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దివ్యాంగులకు పెరిగిన పెన్షన్ రూటీ4116 ల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో హరితహారం మొక్కలు నాటారు. తర్వాత చిన్నాయపల్లి గ్రామంలో12 యూనిట్ల గొర్రెలు గొల్ల కురుమలకు పంపిణీ చేశారు. అంతకుముందు యాదవ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లి భారం కావద్దనే సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. గొల్ల కురుమలకు జీవితాల్లో వెలుగులు నింపేందుకే గొర్రెల పంపిణీ పథకాన్ని ఏ రాష్ట్రంలో లేని విధంగా సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్,హుడా డైరెక్టర్ సాయిలు, మహమ్మదాబాద్ తహసిల్దార్ ఏసయ్య, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, వైసీపీ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, సర్పంచులు పార్వతమ్మ రాజేశ్వర్, రఘు యాదవ్, కిరణ్ కుమార్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రాంప్రసాద్, డిప్యూటీ తహసీసిల్దార్ చంద్రశేఖర్,ఆర్ ఐ యాదయ్య నాయకులు రామ్ లాల్ ,బలవర్ధన్ రెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నంగుల గడ్డ తండాలో హరితహారం



నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన హరితహారము లో భాగంగా శనివారం మండల పరిధిలోని చెన్నంగుల గడ్డ తండాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బాలానగర్ జడ్పీటీసీ జరుపుల కళ్యాణి ,రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్,మండల ప్రత్యేక అధికారి బాబురావు, జిల్లా ప్లాంటేషన్ అధికారిణి సుష్మ, ఎంపీడీఓ కృష్ణారావు,సర్పంచ్ రవినాయక్, ఎంపీవో విజయ, ఏపి ఓ రాజశేఖర్ రెడ్డి, ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ నిరంజన్,పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, భూపాల్ రెడ్డి, శేవ్య నాయక్ మొక్కలు నాటారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను నీరు పోసి కాపాడుకునే బాధ్యత మన అందరిదన్నారు. రోడ్డు ఇరుపక్కల బంజరు భూములలో మొక్కలు నాటి నీరు పోయాలని తెలిపారు.

'బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై రాజకీయాలు '



నవతెలంగాణ -మహబూబ్ నగర్

టిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ వాటిలో చేరిన తర్వాత ఆఫీస్‌కి వచ్చిన ఆయనకు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల మాట్లాడుతూ .బీజేపీ, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటేష్ గారికి అభినందనలు తెలియజేశారు, బిజెపి - బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. బిఆర్ఎస్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని దేశ ప్రధాని నుండి దేశ హెూమ్ మంత్రి అమిత్ షా వరకు ఆరోపించిన చర్యలు ఎందుకు తీసుకోలేదని బీజేపీని తీవ్రంగా నిలదీశారు. కాంగ్రెస్ మహబూబ్ నగర్ అసెంబ్లీ నాయకులు వెంకటేష్ గారు మాట్లాడుతూ ఆనాడు ఉన్న పరిస్థితుల్లో బిజెపి మాత్రమే బిఆర్ఎస్ ను ఎదుర్కోగలదని భావించి తాను బీజేపీలో చేరానన్నారు, కానీ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ పట్ల అనుసరిస్తున్న మెతక వైఖరి నచ్చక బిఆర్ఎస్ ను గద్దెదించాలంటే కాంగ్రెస్ సరైన వేదిక అని కాంగ్రెస్ పార్టీలో చేరనని తెలిపారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగడాలు మితిమీరిపోయాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వసంత రాఘవేంద్ర రాజు, మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి. రాధ అమర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కె. బాలచందర్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె. చంద్రశేఖర, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే '

నవతెలంగాణ- మహమ్మదాబాద్




వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఘనవిజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేఎం నారాయణ అన్నారు. శనివారం చేవెళ్లలో జరిగే ప్రజా గర్జన సభకు మహమ్మదాబాద్ మండలనకి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పథకాలు తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ ఆయంలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్,నాయకులు సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి,దానకారి సురేష్, రేక్య నాయక్ తదిరులు కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు.

కరాటే పోటీల్లో ఎంజీఎస్ విద్యార్థుల ప్రతిభ



మహబూబ్ నగర్ : జడ్చర్ల పట్టణంలో శనివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని మహబూబ్నగర్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటినట్లు ఆర్యే స్పోర్ట్స్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ కె.రవికుమార్ తెలిపారు. ఈ పోటీల్లో 8 ఏళ్ల కరాటే విభాగంలో గణేష్ ప్రథమ, 10 ఏళ్ల విభాగంలో యశ్వంత్ ప్రథమ, 12 ఏళ్ల విభాగంలో సుతన్ ప్రథమ, 13 ఏళ్ల విభాగంలో రత్నతేజ ప్రథమ స్థానంలో, అయా విభాగాల్లో శ్రేయాష్, సుహాస్ ద్వితీయ, నిహాల్, రుషివర్ధన్ తృతీయ స్థానాల్లో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు జి.కృష్ణయ్య, జహంగీర్ పాష ఖాద్రీ, రవినాయక్, జయదీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శాంత అభిందినంచారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలందించాలి : జెడ్పీటీసీ



మిడ్జిల్ : ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికారులు అందించాలని జెడ్పీటిసి శశిరేఖ బాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఎంపీపీ సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరికీ విడుదలవారీగా 3 లక్షల రూపాయలు ఇల్లు మంజూరు చేస్తామన్నారు. బీసీ బందు అందజేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో అన్ని గ్రామాలలో అండర్ డ్రైనేజీ సీసీ రోడ్లు వేశామని తెలిపారు. నూతన ఎంపీపీగా సుదర్శన్ పదవి బాధితులు చేపట్టినంక ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు మండలంలో పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేస్తామని రాజకీయాల కతీతంగా మండల అభివృద్ధికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి తిరుపతమ్మ రవి గౌడ్, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ సర్పంచ్ సంగం మండల అధ్యక్షులు జంగారెడ్డి వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

చేవెళ్ల ప్రజా గర్జనకు తరలిన కాంగ్రెస్ నాయకులు

మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ చేవెళ్లి లో నిర్వహిస్తున్న ప్రజా గర్జన సభకు మండల కేంద్రంతోపాటు వేముల దోనూర్ తదితర గ్రామాల నుండి భారీగా తరలివెనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మిడ్జిల్ ఎంపీటీసీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వరిగాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని ప్రతి పేద కార్యకర్త కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు అనిరుద్ రెడ్డి నాయకత్వంలో భారీగా తరలి వెళ్లినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల సర్పంచ్ జంగయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్, ఆదామ్, రామ్ గౌడు, జాంగిర్ ,నరసింహ, పర్వతాలు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ జడ్చర్ల

గృహలక్ష్మి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్. చేశారు. జడ్చర్ల మండలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహి ంచారు. నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ పేదలకు కనీసం రేషన్ కార్డులు, పెన్షన్లు అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిస్థాయిలో అర్హులైన వారికి ఇచ్చే విషయంలో విఫలమైందన్నారు. గృహలక్ష్మి పథకాన్ని అయినా పేదలకు పారదర్శకంగా అమలు చేయాలన్నారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ నిరాహార దీక్ష కార్యక్రమానికి సంఘీభావం మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్,నేషనల్ దోబీ రిజర్వేషన్ సంగం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు ,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి ఉల్లెంగల యాదగిరి, ఇటిక్యాల



బండలయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాదిగ ,సంఘీభావం మద్దతు తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రాజీవ్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు. దీక్ష చేపట్టిన సీపీఐ(ఎం) నాయకులకు జిల్లా నాయకులు దీప్లా నాయక్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి జగన్, మండల నాయకులు పి నాగరాజు ,టి సత్తయ్య ,జి లక్ష్మీదేవి ,ఎండి మున్నా, పి సాయిలు, కే శంకర్, పి సుందరమ్మ, జోగు కృష్ణయ్య రేణుక, భీమయ్య, శిరీష,మల్లమ్మ, సుక్కమ్మ ,బూరుగుపల్లి చెన్నమ్మ పాల్గొన్నారు.

వెన్నచెడ్ గ్రామాన్ని కొత్త మండలం చేయాలి

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా వెన్నచెడ్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసి వికారాబాద్ జిల్లాలో కలపాలంటూ శనివారం వెన్నచెడ్ గ్రామ విద్యావేత్తలు,నాయకులు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తో వారు మాట్లాడుతూ. వెన్నాచెడ్ గ్రామానికి మండలం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని చుట్టూ గ్రామాలు సమీపంలో 12 గ్రామాలు, తాండలు ఉన్నాయని గ్రామంలో రెండు ఉన్నత పాఠశాలలు రెండు ప్రైవేటు పాఠశాలలు, మోడల్ స్కూల్, స్టేట్ బ్యాంకు , ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని అన్నారు.

గ్రామాన్ని మండలం చేస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా ఉంటుందని పనులు కూడా పనులు కూడా సులభంగా చేసుకోవచ్చన్నారు. ఏర్పాటు తర్వాత వికారాబాద్ జిల్లాలో కలిపితే చదువుకున్న నిరుద్యోగులకు తొందరగా ఉద్యోగాలు వచ్చే అవకాశాలతో పాటు ఎప్పటికీ పరిగి కి ఉన్న అనుబంధం తిరిగి లభిస్తుందని అన్నారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సానుకూలంగా స్పందించి ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి ,మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు రాములు గౌడ్,నారాయణరెడ్డి,సాయి సేవా సమితి సభ్యులు శివ మల్లప్ప,నాయకులు వెంకట్ రెడ్డి,దశరథ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: ఎమ్మెల్యే

మిడ్జిల్ : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు కంచనపల్లి, వాడియాల గ్రామాలలో మన ఊరు మనబడి ప్రహరి గోడలు నిర్మాణం స్థానిక సర్పంచులు అత్తర్ బేగం, మంగమ్మ శ్రీనివాసులతో కలిసి ప్రారం భించారు. కంచనపల్లి గ్రామంలో ముదిరాజ్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్మాణానికి భూమి పూజ చేశారు. వాడియాల్ గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి మిడ్జిల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య భవన నిర్మాణానికి, భూమి పూజ చేశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మూడు గంటల కరెంటు



వస్తుందన్నారు. అదే బీఆర్.ఎస్ పార్టీకి ఓటేస్తే రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్తును 24 గంటలు విద్యుత్తును అందిస్తున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. వృద్ధులకు ఆసరా పెంచిని 2000 నుండి త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచుతారని వికలాంగులకు 4000 రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచారని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా అధికారులు, పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. అనంతరం వాడియాల గ్రామ యువకులు ప్రమోద్ గౌడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విద్యార్థులకు అందజేశారు. అనంతరం వాడియాల గ్రామంలో మంగలి నరసింహ మంగలి మహేష్, భారీ గజమాలతో శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి శశిరేఖ బాలు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , రైతు సన్మాయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంపీ ఓ అనురాధ, ఎంఈఓ మంజుల దేవి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, హెచ్ఎంలు నర్సింలు, సుధాకర్, సర్పంచులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఈరోజు భూత్పూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా చేశారు.అనంతరం తాహ సీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐ టీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి ,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, యాదమ్మ అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మిడ్జిల్ : ఆశా వర్కర్ల పార్థిషేకాలను 18000 రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనం ప్రభుత్వ అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డల మధు ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణ ప్రభుత్వాన్ని కోరారు.సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు చంద్రకళ, రాజేశ్వరి ,నర్మదా, స్వర్ణలత, వరలక్ష్మి, యాదమ్మ, చెన్నమ్మ తిరుపతమ్మ, భాగ్య, వివిధ గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం డీటీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐట యూ టౌన్ నాయకులు రాజ్ కుమార్ , ఆశ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, ,ఆశా లివర్కర్ల జిల్లా నాయకులు భాగ్య, చంద్రలేఖ, యాదమ్మ, నిర్మల,సంధ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



జడ్చర్ల : ఆశ కార్యకర్తలకు రూ. 18000వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు.జడ్చర్ల స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాహసిల్దార్ రాజీవ్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు నరసమ్మ, కార్యదర్శి శివలీల, లక్ష్మి, సాజిదాబేగం. గౌసియా బేగం. చంద్రకళ. స్వప్న. శ్రీలత. వసంత. లక్ష్మీదేవి .తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
ఆదివారం 27 ఆగస్టు 2023
2

కాంగ్రెస్ లో చేరిన పామి రెడ్డిపల్లి సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య.



నవతెలంగాణ-పెద్దమందడి

పెద్దమందడి మండలపరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య శనివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత మెగారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత తొమ్మిదేళ్ల కాలంలో పార్టీ పదవులే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని విసిగి వేసారి పోయామని కేవలం చెప్పుకునేందుకే తప్ప పదవులు దేనికి కూడా ఉపయోగపడటం లేదని నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేగారెడ్డి వనపర్తి పట్టణం నంది హిల్స్ లో గల తన క్యాంపు కార్యాలయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీకి వెట్టిచాకిరి చేసిన గుర్తింపు లేదని నేటి నుంచి మీ వెన్నంటి ఉంటూ మీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెంకటయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, పామిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ తిక్కన్న, శ్రీశైలం, చందు, కృష్ణ, నరేష్, షౌకత్, బాలచంద్రుడు, కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ -మదనాపురం

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతంగా జరపాలని తహశీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు.మదనాపురం పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో శనివారం ఏర్పాటు చేసిన ఓటరు నమోదును పరిశీలించి బిఎల్ఓ లకు పలు సూచనలు కల్పించారు.ఎలాంటి అవకతవకలు లేకుండా దరఖాస్తులను సరైన పద్ధతిలో పూర్తి చేయాలన్నారు.ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని వెల్లడించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు,బిఎల్ఓలు పాల్గొన్నారు.

మత్స్య సంపద తో పెరిగిన ఉపాధి...

• జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి..



నవ తెలంగాణ- పెబ్బేరు

గ్రామీణ ప్రాంతాలలో మత్స్య సంపద తో ఉపాధి అవకాశాలు పెరిగాయని వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెబ్బేరు పురపాలక పరిధిలోని మహబ్ పాల్ సముద్రం లో చేప పిల్లలను విడుదల చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, జెడ్పిటిసి పెద్దింటి పద్మ వెంకటేష్, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, మత్స్య కారుల సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట బాలరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయతో గ్రామాల్లోని చెరువులకు వైభవం తెచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి ఫిషరీస్ కళాశాలను పెబ్బేరు కేంద్రంలో ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాకు గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు.

ప్రతి ఒక్క పోలీస్ పరేడ్‌లో పాల్గొనాలి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి హెూంగార్డు నుండి సీనియర్ అధికారుల వరకు పరేడ్ లో పాల్గొనాలని శనివారం వీక్లీ పరేడ్ గ్రౌండ్ డిఎస్పి ఆనంద రెడ్డి పరిశీలించారు ఈ వీక్లీ పరేడ్ను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం శనివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి క్రమశిక్షణతో ఉండాలని మన ముందు చెత్త విరుద్ధ సంఘటనలు ఏమైనా జరిగినప్పుడు పోలీస్ అధికారులు విధులలో ఉన్నా లేకున్నా వెంటనే స్పందించాలని విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నా తప్పనిసరిగా జిల్లాలోని ప్రతి ఒక్క పోలీస్ అధికారి పర్యటలో పాల్గొనాలన్నారు. బందోబస్తులు ఉన్న వాతావరణం అనుకూలించక పోయిన పరేట్లు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది తప్పనిసరిగా పర్యట్లో పాల్గొనే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పర్యటివలన క్రమశిక్షణ సమయపాలన శారీరకంగా ఫిట్నెస్ మొదలగు అంశాలు అలవాటు అయ్యే సుగుణాలని మన పోలీస్ డిపార్ట్మెంట్ అన్ని విభాగాలలో మంచి పేరు తెచ్చుకుందని హెూంగార్డు అధికారి నుండి సీనియర్ అధికారి వరకు ప్రతి ఒక్కరు అందరూ కలిసిమెలిసి ఒక టీం వర్క్ లాగా పని చేయబట్టే మన జిల్లాకు మంచి పేరు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ లో పనిచేసే పోలీసు అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదుదారులతో ఏఆర్ పోలీస్ అధికారులు ఖైదీలను కోర్టు ముందు హాజరు పరిచే సమయంలో గాని గన్మెన్ అధికారులు వీఐపీఐపీలకు సెక్యూరిటీ ఇచ్చే సమయంలో క్రమశిక్షణతో అప్రమత్తతో హుందాతనంతో సమానస్ఫూర్తిగా విధులలో పాల్గొనాలని ప్రత్యేక పోలీసు అధికారి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలని ప్రతి ఒక్కరూ ఒకరితో ఒకరు సమానమే తెలిపారు. ఎంతో కలిసిమెలిసి పనిచేయాలని తెలిపారు. ఈ పరేడ్ వనపర్తి టౌన్ రూరల్ ఎస్పీ ఆఫీసు సిబ్బంది మరియు అధికారులు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు అప్పలనాయుడు సివిల్ ఎస్సైలు వనపర్తి ఎస్పీ ఆఫీసు సిబ్బంది టౌన్ పోలీస్ స్టేషన్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఆర్ పోలీస్ సిబ్బంది హెూమ్ గార్డ్ అధికారులు డాగ్ స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు వీక్లీ పరేడ్లో మొత్తం 70 మంది పాల్గొన్నారు .

నూతన విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమం



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని సివి రామన్ జూనియర్ కళాశాల లో శనివారం నాడు నూతన విద్యార్థుల స్వాగతం కార్యక్రమాన్ని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఐఈఓ జాకీర్ హుస్సేన్ హాజరయ్యారు, ద్వితీయ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. తమ లక్ష్యసాధనకు క్రమశిక్షణతో కూడిన విజ్ఞానాన్ని సంపాదించుకొని తమ తల్లిదండ్రుల ఆశయ సాధనకు లక్ష్యసాధనకు కృషి చేయాలని మంచి ఉన్నత ఉద్యోగాల సాధనకు విద్యార్థులు కృషి చేయాలని దానికి గాను కళాశాల లెక్చరర్లు మీకు సహాయం చేస్తారని, ఈ ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తుకు ఆధారమని మంచిగా చదువుకుంటే ఇంటర్మీడియట్ పాసై ఉన్నత స్థానాలకు వెళ్లవచ్చునని ఒకవేళ చదువు పక్కనపెట్టి ఇష్టం వచ్చినట్టు తిరిగితే ఇంటర్ యుడియట్ కావలసి వస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కి వీరయ్య మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థిని క్రమశిక్షణ గల విద్యార్థులుగా తయారు చేయడమే లక్ష్యంగా మా కళాశాల పనిచేస్తుందని ఆయన తెలిపారు. డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను నైతిక విలువలను పెంపొందించుకోవాలని అందుకు మా కళాశాల కృషి చేస్తుందని ఆయన తెలిపారు. డిఐఈఓ కరస్పాండెంట్ డైరెక్టర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ పద్మావతి లో మమెంటోళ్ళతో విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి ఎస్ ప్రకాష్ మల్లికార్జున కళాశాల అధ్యాపకులు అధ్యాప కేతరులు విద్యార్థులుపాల్గొన్నారు

రేషన్ షాపును ఏర్పాటు చేయండి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలములోని కర్వేన గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శివ రాములు అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రేషన్ సరుకుల కోసం గ్రామస్తులు పక్క గ్రామమైన గోపన్ పేటకు వెళ్లి అవస్థలు పడుతున్నారని వెల్లడించారు.ఎన్నో సార్లు మొరపెట్టుకున్న కూడా గ్రామంపై కరినికరించే వారు కరువయ్యారని వాపోతున్నారు.గ్రామ పంచాయతిగా ఏర్పడి ఏండ్లు కావస్తున్నా అరకొర వసతులు ఉండటంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సూచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామ ప్రజలపై చొరవ చూపి వారి శ్రేయస్సుకోసం ప్రత్యేకంగా రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరారు.

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

• ఓటర్ల నమోదుపై వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఓటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కలిగి ఉండే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించి నమోదు చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం నాడు మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆగస్టు, 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించిన తర్వాత ప్రత్యేక ఓటర్ క్యాంపెయిన్ నిర్వహణ, తప్పులు లేని శుద్ధమైన ఓటరు జాబితా రూపొందించుట, ఎపిక్ కార్డుల జారీ, స్వీప్ యాక్టివిటీ పై సమీక్ష నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్తు, తాగు నీరు, ర్యాంప్, మరుగుదొడ్ల తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా వెలువడిన తర్వాత ఓటరు జాబితాలో పేర్లు కనిపించకపోవడం, ఏమైనా తప్పులు ఉన్నాయా అనే విషయాల పై ఓటర్లు చూసుకోడానికి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పంపించి ప్రజల పరిశీలనార్థం ఉంచటం జరిగిందన్నారు.అదేవిధంగా అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే వారు ఇంకా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకొని వారిని గుర్తించి నమోదు చేసుకునేందుకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 18 నుండి 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువకుల తో పాటు అమ్మాయిలను ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

వీపనగండ్ల : ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో తహసీల్దార్ వరలక్ష్మి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ నెల 18 సంవత్సరాలు వయసు నిండిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని శని ఆదివారాల్లో గ్రామ పంచాయతీల దగ్గర ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని దరఖాస్తులు బి ఎల్ ఓ లకు ఇవ్వాలని కోరారు అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలన చేశారు. రికార్డులను పరిశీలన చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కురుమూర్తి తదితరులు ఉన్నారు

వనపర్తి రూరల్ : 18 సంవత్సరాల యువకులు కొత్తగా ఓటర్ల నమోదు చేసుకుంటూ వనపర్తి పట్టణంలోని ఆయా వార్డులలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రభుత్వ అధికారులు పోలింగ్‌బూతుల దగ్గర కొత్తగా ఓటర్ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం చేశామని రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు అరుణ్ ప్రకాష్ ఎన్నికల సమన్వయకర్త గంధం పరంజ్యోతి తెలిపారు. జరుగుతుందని 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులందరూ తమ తమ వార్డులలో పోలింగ్ బూత్ కేంద్రాల వద్దకు వెళ్లి తమ పేరును ఓటర్ లిస్టులో నమోదు చేసుకోవాలని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్సర్ రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు అరుణ్ ప్రకాష్ ఎన్నికల సమన్వయకర్త గంధం పరంజ్యోతి తెలిపారు.

వనపర్తి రూరల్ : అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే ప్రతి యువతి యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ,బిఎల్.ఒ లను ఆదేశించారు. శనివారం, ఆదివారం రెండురోజుల పాటు జరిగే ఓటర్ జాబితా పై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు,ఇతర మార్పు చేర్పులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ వారీగా ప్రత్యేక క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సెప్టెంబర్, 2,3 తేదీలలో సైతం ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అయన తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

స్వచ్ఛమైన గాలి, నీరు ఆహారాన్ని అందించే వృక్షాలను సంరక్షించుకోవడం ప్రతి ఒకరి బాధ్యత అని ప్రతి సీజన్లో ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటాలనే సంకల్పాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఐ.డి.ఒ.సి. వెనక ప్రాంతంలో అటవీశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్సిజన్ లేకుండా మూడు నిమిషాల కన్నా ఎక్కువగా మనం జీవించలేమని, పది సంవత్సరాల వయసు గల వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని మంచి ఆక్సిజన్ కొరకు పది సంవత్సరాల ముందు నుంచే మొక్కలు నాటాల్సిన అవసరాన్ని గుర్తించాలని సూచించారు. నీరు లేకుండా రెండు రోజులు కూడా మనం జీవించలేమని, సంవత్సరంలో కేవలం రెండు మూడు నెలల పాటు కురిసే వర్షాల కోసం మొక్కలు పెంచడం ఎంత అవసరమో అవగాహన ఉండాలన్నారు. మొక్కలు పెంపకం ఎంత అవసరమెంతో విద్యార్థులు గమని ంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు అడవుల పెంపకం ఎంతో ముఖ్యమైనదని వాటిని పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు ఉన్నత విలువలు పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని వాతావరణం కల్పించడంలో జిల్లా కలెక్టర్ కృతకృత్యుడయ్యాడని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నరసింహులు డిపిఓ సురేష్ అదనపు జిల్లా కలెక్టర్ ఎస్ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఒకరోజు ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమం పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ది. ఈ సందర్భంగా పిజెపి క్యాంప్ నుంచి శ్రీరామ్ నగర్ స్టేషన్ రోడ్డు నందు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు రామకృష్ణ, చెన్నయ్య,పోషన్న ,యాదమ్మ, టిఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, గడ్డమీద శ్రీనివాసులు ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో శనివారంమున్ననూరు గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం ఎంపీపీ సంధ్య గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తిరుపతి యాదవ్, జడ్పీటీసీ మంద భార్గవి, కోటేశ్వర రెడ్డి.వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కో ఆప్షన్ మొహమ్మద్ మతీన్, ఎంపీడీఓ హుసేనప్ప, ఏపీవో నరేందర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.





మదనాపురం : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి కాపాడుకుందామని సర్పంచ్ రామ్ నారాయణ అన్నారు.మదనాపురం పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం నాడు హరితహారంలో బాగంగా మొక్కలు నాటి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహరం కార్యక్రమం విజయవంతం కావాలని సిఎం కేసీఆర్ ఆకాంక్షించారన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి ఎదుగుదలకు చొరవ తీసుకోవాలని సర్పంచ్ రామ్ నారాయణ కోరారు.ఎంపీఓ పుష్ప,ఏపీఓ బాకర్,పంచాయతీ కార్యదర్శి రంగస్వామి,మాజీ డైరెక్టర్ దేశీ వెంకటేష్, వార్డ్ సభ్యులు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ దగ్గర అమృత వజ్రోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే లక్ష్యంగా శనివారం 14 మొక్కలను ఎంపీడీవో కథలప్ప, గ్రామ సర్పంచి నరసింహారెడ్డి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన మొక్కలను ఎండిపోకుండా హలో సంరక్షించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో శేఖర్ గౌడ్ టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి నరేష్ ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలకు కృషి చేద్దాం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై పి ఓఎస్ఐసి సురేందర్ విద్యార్థులతో మాట్లాడుతూ పిల్లలను శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయన్నారు. వయసుకు తగని ఆర్థిక కార్యకలాపాలు, తమ వృత్తుల్లో పని చేయకుండా ఉండాలని దీని కొరకు మన భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణ కల్పిస్తోంది.18 సంవత్సరాల్లోపు పిల్లలు ప్రమాదకర వృత్తులు చేపట్టడం నిషిద్ధం అని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిషేధించడానికి ముందుగా ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవాలన్నారు. ఒకపూట బడి, ఏటా తప్పనిసరిగా బడి నడవాల్సిన రోజులు, రోజూ బడి నడవాల్సిన సమయాన్ని చట్టం నిర్దేశిస్తోంద ని విద్యా సంవత్సరంలో ఏసమయంలో వచ్చినా తగిన తరగతిలో చేర్చుకోవాలని అవసరమైన అదనపు శిక్షణ ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ రాజేష్ కుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రవిరాజ్ చైల్డ్ హెల్ప్ లైన్ కేర్ వర్కర్ రాజు అశోక్ కుమార్ సూపర్వైజర్ చంద్రమోహన్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ పేట్ మండల స్థాయిలో ఆటల పోటీలు

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ దగ్గర ఎస్జీఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలు ఈనెల 26వ తేదీ నాడు మొదలయ్యాయి, గోపాల్ పేట్ మండల స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 అండర్ 17 బాల బాలికల కబడ్డీ కో కో, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఇందులో పాల్గొను విద్యార్థులు అండర్ 14 విభాగంలో ఒకటవ తేదీ 2010 తర్వాత జన్మించి ఉండాలని, అదేవిధంగా అండర్ 17 విభాగంలో 2007వ సంవత్సరం ఒకటో తారీకు తర్వాత జన్మించి ఉండాలని ఈ యొక్క క్రీడల్లో పాల్గొన విద్యార్థులు వారి పాఠశాల యొక్క బోనఫైడ్ సర్టిఫికెట్ తో హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా 26వ తేదీ నాడు ఉదయం 9 గంటలకు జడ్పీహెచ్ఎస్ గోపాల్ పేట్ పాఠశాలలో రిపోర్ట్ చేయాలి అని పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ మరియు పిడి సురేందర్ రెడ్డి మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండలంలోని " పీఈటీలు " శ్రీదేవి, తిరుపతి, మధు, బుద్ధారం హెడ్మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, గోపాల్ పేట్ హై స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు జీతం రూ.18 వేలకు పెంచాలి

• తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా
• ఆశా వర్కర్స్ యూనియన్ ,సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. వనపర్తి జిల్లా వనపర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ , జిల్లా కార్యదర్శి కె. సునిత సిఐటియు జిల్లా కార్యదర్శి మా ట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా. మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు , పొందామని రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నామన్నారు. వీటితోపాటు చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. కరోనా కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా లం కీలకపాత్ర పోషించామని. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందన, ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యానికి గురవుతున్నారు, గతంతో పోలిస్తే ఈ కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగింది. పారి తోషికంతో పాటు పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశలతో చేయిస్తున్నది. ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తి దావఖానాలో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెబుతుందని. ఇంత పని చేస్తున్న ఆశలకు కేవలం 9750 రూపాయలు పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని ఒకవైపు పని భారం పెరిగింది మరొక్క వైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఇబ్బందులకు గురవుతున్నామని, ఆశల పారితోషకాలను 18,000 కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు. పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించకూడదు, టీబి స్ఫుటం డబ్బాలను ఆశలతో మోపించే పనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, టీబి , లెప్రసీ. కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు, లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి. వాలంటరీలను ఏర్పాటు చేయాలి, ఆశలకు పని భారం తగ్గించాలి జాబ్ చార్టును విడుదల చేయాలని 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలోవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు డబ్బులు వెంటనే చెల్లించాలని, 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని కోరారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫాం వెంటనే ఇవ్వాలి, ఆశలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వం, ఆశల ఆవేశానికి గురికాక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు బాల కిస్త మ్మ, శ్యామల,శివామ్మ, చిట్టెమ్మ, నారాయణమ్మ , చెంద్రకల , బాగ్యమ్మ తదితరులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

మదనాపురం/కొత్తకోట : ఆశా కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం నాడు ఆశాల సమ్మెకు ఆయన హాజరై మాట్లాడారు. కనీస వేతనం 26000ఇచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ ప్రభుత్వము కూడా 10000 ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని వెల్లడించారు.క్వాలిటీతో కూడిన యునిఫామ్స్ లను ఇవ్వాలన్నారు.కంటి వెలుగులో పని చేసినందుకు అదనంగా డబ్బులు చెల్లించి కుటుంబాలకు అండగా నిలవాలన్నారు.జిల్లా కేంద్రంలో రెస్ట్ రూమ్లను ఏర్పరచాలని సూచించారు.పని భారాన్ని తగ్గించి వెంటనే జాబ్ ఛార్జ్ లను





విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి డిమాండ్లను నెరవేర్చాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ అవరణలో శనివారం నాడు ఏర్పాటు చేసిన ఆశాల సమ్మెకు ఆయన హాజరై మాట్లాడారు. కనీస వేతనం 26000ఇచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ ప్రభుత్వము కూడా 10000 ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని వెల్లడించారు.క్వాలిటీతో కూడిన యునిఫామ్స్ లను ఇవ్వాలన్నారు.కంటి వెలుగులో పని చేసినందుకు అదనంగా డబ్బులు చెల్లించి కుటుంబాలకు అండగా నిలవాలన్నారు.జిల్లా కేంద్రంలో రెస్ట్ రూమ్లను ఏర్పరచాలని సూచించారు.పని భారాన్ని తగ్గించి వెంటనే జాబ్ ఛార్జ్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శారద, జిలేఖ,అనసూయ,సుభాషిణి, భాగ్యరాణి,మౌలన్ బీ,జ్యోతి,గంగ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు,అమరచింత పట్టణాలలో శనివారం తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు వారి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు పారితోషికం పెంచాలని ధర్నా కార్యక్రమం చేసి, రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది .ఆత్మకూరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీహరి మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఆశ వర్కర్లకు పారితోషికం 18 వేల కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిటి చాణిక్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సత్యమ్మ ,నవనీత ,పుష్పలత, రేణుక , సరస్వతి ,నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో.. అమరచింత పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు 16 నెలల పారితోషిక బకాయిగా ఉందని బకాయిలు చెల్లించాలని, యూనిఫారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సుజాత, అరుణ, మేరీ ,పుష్ప, శాంతమ్మ , జయరానీ ,లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బాల సదన్‌ను కలెక్టర్ తనిఖీ



అచ్చంపేట : కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ శనివారం అచ్చంపేట పట్టణంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనాథ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ బాలికలతో మాట్లాడి, అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. బాలికలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించాలని సమత అధికారులకు ఆదేశించారు. బాలికల మెడికల్ ప్రోగ్రెస్‌ను మెయింటైన్ చేయాలన్నారు. ఎటువంటి ఇబ్బంది రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థినిలు ధైర్యంగా ఉండాలని కలెక్టర్ బాలికలకు సూచించారు. పేదరికం చదువుకు అడ్డు కాకూడదని శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట అధికారులు పాల్గొన్నారు.

కుంట అమ్ముకున్నట్లు నిరూపించండి



వంగూరు : మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు సర్పంచ్ భర్త అసైండ్ భూమిని ప్లాట్ల రూపంలో విక్రస్తున్నారని ఆరోపణ చేయడం సరైన పద్ధతి కాదని సర్పంచ్ భర్త వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను గ్రామంలో ఏ ఒక్క కుంట ప్లాట్ల కోసం సాదా పేపర్‌పై విక్రయించినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా స్వీకరిస్తానన్నారు. కానీ లేనిపోని ఆరోపణలు చేసి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సర్వే నెంబర్ 125లో 1-25గుంటలే కాకుండా గ్రామంలో మరో 238 ఎకరాల ప్రభుత్వ భూమి కొందరి భూస్వాముల ఆధీనంలో ఉందన్నారు. అట్టి భూమిని సైతం రెవిన్యూ అధికారులు సర్వే చేసి గ్రామంలో ఎంతో మంది భూమిలేని దళితులు వున్నారో వారికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి వెలికితేసేందుకు ఎంత ప్రయత్నించినా గ్రామంలో వున్న కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారన్నారు. గ్రామంలో ఇప్పటికే కొన్నిలక్షలతో సీసీ రోడ్లు వేయడంతో గ్రామం అందంగా మారిందన్నారు. దీనికి తోడు పెద్దేత్తున గ్రామం అభివృద్ధి చెందుతుండటంతో జీర్ణించుకోలేని కొందరు నిరాధారమైన ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. త్వరలో అసైండ్ భూమి మొత్తం సర్వే చేసేందుకు తహసీల్దార్‌ను కలుస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, పార్వతలు, బాబు, మల్లేష్, అశోక్, మల్లేష్, పాపయ్య, కుమార్, కాడారి సాయిలు, రాములు, లింగమయ్య, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దయ్యేదాకా ఉద్యమాలు

మహబూబ్‌నగర్ డెస్క్ : ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సీపీఎస్ రద్దయేదాకా పోరాటాలు ఉధృతం చేస్తామని యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటి ప్రకటించింది. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినంగా ప్రకటిస్తూ యూఎస్పీసీ దశలవారీ పోరాటంలో భాగంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు కె.జంగయ్య, ఎన్.నారాయణమ్మ, జె.రామస్వామి, యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశములో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధ్యాయ విద్యారంగ వ్యతిరేక విధానాల వలన ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు. సీపీఎస్ విధానం వలన ఉపాధ్యాయులకు సామాజిక, ఆర్థిక భద్రత కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థనే రద్దు చేయాలనే పలు డిమాండ్లతో దశల వారీ పోరాటంలో భాగంగా "సెప్టెంబర్ 1 న" హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద "మహాధర్నా" నిర్వహిస్తామని, దానికి జిల్లా నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆమేరకు "మహాధర్నా " గోడపత్రికను విడుదల చేశారు. సన్నాహక సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి శోభన్ బాబు, టీపీటీఎఫ్ కార్యదర్శి వెంకట్, యూఎస్పీసీ నాయకులు వహీద్ ఖాన్, తిరుపతయ్య, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

అచ్చంపేట రూరల్ : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలలో పనిచేస్తున్న 567 కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం నాయకులు గంగాపురం శ్రీనివాసులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లమల్ల ప్రాంతానికి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గురుకుల ఉపాధ్యాయులతో కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించడం వలన 567 కుటుంబాలకు మేలు జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం సర్వీస్‌లను క్రమబద్ధీకరించే ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాల్లు గీతా రాణి, సుజాత, సరిత, నవనీతమ్మ, నాగమణి, అనిత, అపరంజి, లయ పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో అన్ని సమస్యలే..



వంగూరు : కమిషన్ల మీద ఉన్న సోయి పేద ప్రజలపై లేకపాయే బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి. అవినీతిలో ఆకాశమంత పరిపాలనలో పాతాళ లోకమంతా అన్నట్టుగా విఫలమయ్యారని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ డీసీసీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. గతంలో ఇందిరమ్మ ఇచ్చిన ఇండ్లు తప్ప ఇప్పటివరకు ఒక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. అర్జునవాడలో ఇండ్లు కూలిపోయి స్థితిలవస్థలో ఉండడం బాధాకరమన్నారు. వర్షాలకు కూలిపోయే స్థితులావస్థలో ఉంటే క్యామ మల్లయ్య సొంత డబ్బులతో పాల్తిన్ కవర్లను అందజేశామన్నారు. మరికొందరు పూరి గుడిసెలో ఉండటం ఎమ్మెల్యేకు తెలియదా అన్నారు. కమీషన్లు ఇసుక మాఫియా గుప్త నిధులపై ఉన్న సోయి పేద దళిత ప్రజలపై లేదని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ పెద్దదొర ఎట్లనో అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దళిత దొరలాగా వ్యవహరిస్తున్నారని, కేసీఆర్ 20 అయితే మన ఎమ్మెల్యే 420 అని ఎద్దేవా చేశారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు పింఛనులు అదేవిధంగా భర్త చనిపోయిన వారికి కూడా పింఛను రాకపోవడం విడ్డూరమన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బాగుపడాలంటే గువ్వల బాలరాజుకు స్వస్తి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, కాశన్న యాదవ్, వెంకట రాములు, శ్రీను, పాండు, రాజు, భగవంతు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు పనులు ప్రారంభం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని యాపట్ల గ్రామంలో శనివారం బార్లకుంట నుంచి చంద్రబండ క్రాస్‌రోడ్ వరకు రెండు కిలోమీటర్ల వరకు ఎస్‌బీఎఫ్ నిధుల నుంచి మంజూరు అయిన రూ.15లక్షల మట్టి రోడ్ పనులను ప్రారంభించిన మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జూపల్లి ప్రసాద్ రావు, ఉపసర్పంచ్ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి స్పందించి ఎస్‌బీఎఫ్ నిధుల నుంచి చేయించినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కో-అప్షన్ మెంబర్ ఎండి.జహంగీర్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, శంకర్, రమేష్, పరమేష్, సురేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

కొల్లాపూర్ : రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో బీసీ ఎంబీసీ కుల వృత్తుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి, చిన్నంబావి, వీపనగండ్ల, పెద్దకొత్తపల్లి మండలాలకు చెందిన 292మంది లబ్ధిదారులకు బీసీబందు రూ.1లక్ష చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వృత్తిని నమ్ముకుని ఆధారపడ్డ కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహిస్తుందన్నారు. ఉచితంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసి వెనకబడిన బీసీ వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, నియోజకవర్గంలో 300 కుంటుంబాలకు 3కోట్లతో రూపాయలతో ప్రతిష్టాత్మకంగా బీసీబంధును అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుని రాజీనా

బల్మూరు : మండల కేంద్రం బల్మూరు గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు గౌరమోని రాములు గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ బందు లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన వారిని ఎంపిక చేయకుండా అనర్హులను ఎంపిక చేయడం పట్ల తాను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఈ విషయం అందరితో చర్చించారని ఎవరు స్పందించకపోవడంతోనే తాను తన సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. బీసీ బందు పథకం అసలైన లబ్ధిదారులకు గుర్తించి అందేలా చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పి.కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం లింగాల మండలంలోని సురాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రంలో ఓటర్ జాబితా వివరాలు, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఆదివారం బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటరు నమోదు, సవరణ తదితర దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలన్నారు. నూతన ఓటరుగా నమోదు కోసం ఫారం-6, ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం కోసం ఫారం-6బి, ఓటరు జాబితాలో పేరు చేర్పడం, తొలగించడం కోసం ఫారం-7, చిరునామా మార్పు, వివరాల సవరణ, ఓటరు కార్డు భర్తీ, వైకల్యం ఉన్న వ్యక్తుల గుర్తింపు కోసం ఫారం-8లను వినియోగించడంతో పాటు ఆన్‌లైన్, ఓటరు హెల్ప్‌లైన్ యాపుల ద్వారా కూడా వివరాలు నమోదు చేసుకోవడంపై వాల్ పోస్టర్లు, ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నాటికి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దీపక్ కుమార్, తహసీల్దార్, తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి



- తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ పరిష్కరించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం ప్రభుత్వ విప్, అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజుతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చనలో భాగంగా అమ్రాబాద్ మండలంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్‌తో కలిసి మంత్రి మొక్కను నాటారు. అనంతరం అమ్రాబాద్ మండలంలో రూ.62లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అక్కడే నూర్ బాషా సంఘం మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఖబరస్తాన్, మజీదు మరమ్మతు పనులకు రూ.30లక్షల పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల అవసరాలను గుర్తిస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దళితుల మోములో వెలుగులు నింపే దళితబంధు లాంటి కార్యక్రమం కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలు చేస్తుందన్నారు. రైటుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, ఉచిత విద్యుత్, కోటి యాభై లక్షల ఎకరాలకు సాగునీరు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, కుల మతాల భేదభావం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఊహించని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. 24గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వడానికి ప్రభుత్వం ఏటా రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. రైతుబంధుకు రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అచ్చంపేట శాసన సభ్యులు చాలా పట్టుదల గల వారని ఉమామహేశ్వర ప్రాజెక్టును తీసుకువచ్చి అప్పర్ ప్లాట్‌ను సస్యశ్యామలం చేస్తారన్నారు. వారి అభ్యర్థన మేరకు అచ్చంపేట నియోజకవర్గంలో చారకొండ మండలం మాదిరి అమ్రాబాద్ లేదా మరో మండలం మొత్తానికి దళితబందు



మంజూరు చేసేవిధంగా ముఖ్యమంత్రికి తనవంతు సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కుమ్మరోనిపల్లిలో మైనారిటీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు, రాయలగండి గ్రామంలో దేవాలయం కళ్యాణ మండపం పనులకు శంఖుస్థాపనలు చేశారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ అమ్రాబాద్ మండలానికి ఇప్పటికే రూ.2.5కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశామన్నారు. త్వరలో మరో 6 లేదా 7కోట్ల నిధులు విడుదల చేయిస్తానని తెలిపారు. ఉమామహేశ్వరం ప్రాజెక్టును సాధించామని, త్వరలో టెండరు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. అప్పర్ ప్లాట్‌కు సాగునీరు తేవడమే తన లక్ష్యమన్నారు. చారగొండ మాదిరి అమ్రాబాద్ లేదా మరో మండలానికి దళితబందు మంజూరు చేసేవిధంగా సహకరించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిని కోరారు. ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు లాంటివి జరగవని, ఒకవేళ ఈ ప్రాంతంలో గునపం లాంటివి దిగాలంటే ముందు తన గుండెల్లో దింపాల్సివస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఆర్డీవో కే.గోపిరాం, డీఆర్డీఓ నర్సింగ్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, అమ్రాబాద్ సర్పంచ్ శారద, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

- ఆయా తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు
- సీఐటీయూ, వ్యకాస, ఆశావర్కర్ల యూనియన్ నాయకులు
- తహసీల్దార్లకు వినతిపత్రాలు



మహబూబ్‌నగర్ డెస్క్ : ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకురాళ్ళ జయశ్రీ, లక్ష్మి, అమీనా, చంద్రకళ, కృష్ణవేణి, సువర్ణ, భాగ్య అలివేల, వెంకటమ్మ, పార్వతమ్మ, రేణుక, కృష్ణవేణి, మానస, కమరున్నీసా పాల్గొన్నారు.

తెలకపల్లి : ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు చంద్రకళ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చేరుకున్న ఆశా కార్యకర్తలు ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉప తహసిల్దార్ లక్ష్మణ్ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తల నాయకులు వి.బాలమణి, ఎం.జయమ్మ, శ్రీలక్ష్మి, అరుణమ్మ, వి.భారతి, జీ.భాగ్య, రాధా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇచ్చి, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ అన్నారు. శనివారం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం



అందజేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు శ్రీదేవి, ఆశా వర్కర్లు జిల్లా నాయకురాలు శివలీల, గౌరమ్మ, నిర్మల, మమత, వెంకటమ్మ, రాణి, అన్ని గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగూరు : గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు పారితోషికం పెంచి రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు అన్నారు. శనివారం వంగూరు మండల రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్‌కు ఆశ వర్కర్లతో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల కార్యదర్శి ఉమాదేవి, మండల ఉపాధ్యక్షురాలు సుమతమ్మ ఆశ వర్కర్లు అలివేల, వెంకటమ్మ, ధనమ్మ అన్నపూర్ణ, ప్రియాంక పాల్గొన్నారు.

బల్మూరు : ఆశా వర్కర్లకు పారితోషికాలు కాకుండా ఫిక్స్ వేతనం రూ.18వేలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కార్మిక సంఘం జిల్లా నాయకులు శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమాదేవి, విజయ, జయమ్మ, చిట్టెమ్మ, తిరుపతమ్మ, గురువమ్మ, దేవేంద్రమ్మ, కల్పన, అలివేల, గోపమ్మ పాల్గొన్నారు.

కోడేరు : కనీస వేతనాలు అమలు చేయాలని ఆశా కార్యకర్తలు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ హాజరై మాట్లాడారు. గత కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం గుర్తించి ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారికి సరైన పని వేళలు కల్పించి కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆశా కార్యకర్తలు కోడేరు మండల ఇన్చార్జి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : గ్రామాల్లో ఆశా కార్యకర్తల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా శ్రమకు తగిన కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ చెన్నకిష్టన్నకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు ప్రభావతి, కోశాధికారి నర్మద, ఆశా కార్యకర్తలు వెంకటమ్మ, పద్మ, జంగమ్మ, రాధ, చంద్రకళ, చెన్నమ్మ, బాలమణి, మంజుల, అమృత, రాణి, భాగ్య, మణెమ్మ, సుజాత పాల్గొన్నారు.

కల్వకుర్తి : ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని తహసిల్దార్‌కు ఆశా వర్కర్లు శనివారం వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం రూ.18వేలు ఫిక్స్‌డ్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు, రాధిక, లక్ష్మమ్మ, సరోజ, జహదా బేగం, మణెమ్మ సత్యమ్మ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో ఆశ వర్కర్లకు పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల నాయకులు చింతల నాగరాజు అన్నారు. తహసిల్దార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సాలమ్మ, రజిత, బుజ్జమ్మ, పార్వతమ్మ, అనూష, పరంగిని, సుగుణ, రాధాబాయి, అలివేల, గెలవమ్మా వెంకటమ్మ, శైలజ, పద్మ, నర్మదా పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి రూ.18వేల వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రమేష్ నాయక్‌కు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అధ్యక్షురాలు రాణి, పీహెచ్‌సీ కార్యదర్శి భాగ్యమ్మ, మల్లేశ్వరి, పద్మ, సరిత, శకుంతల, లలిత, నీల్లమ్మ, శివలీల, రోజా, అరుణ, రేవతి, కృష్ణవేణి, సుమలత, సుకన్య, సరిత, బాలేశ్వరమ్మ, కరుణ, తిరుపతమ్మ, మాధవి, రేణుక పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం అమ్రాబాద్ తహసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్, ఆశా వర్కర్లు చంద్రకళ, పద్మ, అనిత, సాయిలమ్మ, శ్యామల, బాలమణి, శోభ, మన్ననూరు, అనిత, బాల కిష్టమ్మ, పద్మ, సరస్వతి, కళావతి పాల్గొన్నారు.

హరిత హారంతోనే పర్యావరణ సమతుల్యం : మంత్రి

అచ్చంపేట రూరల్ : హరితహారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమంలో అందరూ కూడా భాగస్వామ్యం అయ్యి విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజుతో కలిసి పాల్గొని అమ్రాబాద్ గ్రామం గ్యాస్ గౌడెన్ దగ్గర, రాయల గండి దగ్గర మొక్కలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం, కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పెద్ద వృక్షలుగా పెరిగే విధంగా సంరక్షించాలని మంత్రి, ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఆర్డీఓ గోపిరామ్ నాయక్, అమ్రాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అమ్రాబాద్ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అటవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ : రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం కోటి ముక్కలను నాకెందుకు సీఎం కేసీఆర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామం స్టేజ్ దగ్గర కోటి మొక్కలను నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ పథకం ఎమ్మెల్యే రూ.2,50,000ల ఎల్వోసీని ఎన్మనబెట్ల గ్రామం కొల్లాపూర్ మండలానికి చెందిన బి.బత్తుల నరసింహ, తండ్రి బి బత్తుల శేషయ్య అనారోగ్యం తో బాధపడుతు మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులకు అందచేశారు. ఎమ్మెల్యేతో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

తెలకపల్లి : భారత స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు సందర్భంగా రాష్ట్ర అడవి పర్యావరణ శాఖ మంత్రి



ఇంద్ర కరణ్ రెడ్డి పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదేశంతో ఒకరోజు కోటి మొక్కలు నాటుట సందర్భంగా మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శనివారం విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో పల్లెలు వెలసిలేలా ఊరురా మొక్కల పండుగ నిర్వహించారు. మండలంలోని గౌరిరెడ్డిపల్లి తెలకపల్లి, గౌరారం, చిన్న ముద్దునూరు, కారువంగా, నడిగడ్డ, తాళ్లపల్లి, దాస్‌పల్లి, బండపల్లి, పెద్దూరు, పెద్దపల్లి, రామ్‌రెడ్డిపల్లి తదితర గ్రామాలలో 1000 మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చెంచులకు శాశ్వత గృహాల నిర్మాణం : కలెక్టర్

అచ్చంపేట రూరల్ : ఆర్డీటీ సంస్థ సమన్వయంతో ఐటీడీఏ ద్వారా చెంచు పెంటల్లో నివసించే చెంచులకు ప్రీ-కాస్ట్ మెటీరియల్‌తో గృహల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శనివారం లింగాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, బల్మూరు, లింగాల మండలాల 83 గ్రామాలకు చెంచులకు ప్రీ-కాస్ట్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 83 చెంచు పెంటల్లోని చెంచులకు ఒక్కో ఇంటికి రూ.2.50లక్షలతో నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలపై అవగాహన కల్పించడం కోసమే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీ సమన్వయంతో 665 ఇళ్లను వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఎర్ర మట్టితో ప్లాస్టిక్ చేసుకుంటే ఇంట్లో చల్లగా ఉంటుందన్నారు. రానున్న కొన్ని రోజుల్లో చెంచుల ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో శాశ్వత గృహాలను నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ కుమార్, ఆర్డీటీ రీజినల్ మేనేజర్ పుష్పవతి, తహసిల్దార్, మండల స్థాయి అధికారులు, ఆర్డీటీ సిబ్బంది రాధా రామ్మోహన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కల్వకుర్తి : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపి ఎంతోమంది ప్రమాదాలకు గురై మృతి చెందారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ మధ్యకాలంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికమైనట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'జైపాల్ యాదవ్ అభ్యర్థిత్వంపై పునరాలోచించాలి'

కల్వకుర్తి : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అభ్యర్థిత్వంపై సీఎం కేసీఆర్ మరోసారి పునరాలోచించాలని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పార్టీ అభ్యర్థిని ఖరారు చేసే సమయంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో చర్చించి అభ్యర్థిని ఎంపిక చేసేవారన్నారు. ఇప్పుడు ఎవరితోటి చర్చించకుండా ఏకపక్షంగా అభ్యర్థిని ప్రకటించడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజల మద్దతు లేని వ్యక్తులకు పార్టీ టికెట్ కేటాయించడం వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరోసారి అభ్యర్థి విషయంలో పునరాలోచించి అభ్యర్థిని మార్చాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలను దోచుకోవడమే బీఆర్ఎస్ విధానం

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ ఆఫీస్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత 11రోజులుగా 2వ ఏఎన్ఎం తమను రెగ్యులర్ చేయలనే ఏకైక డిమాండ్‌తో చేస్తున్న నిరవధిక సమ్మెకు బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ మద్దత్తు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో వైద్యవిద్యానశాఖ చాలా కీలకమైనదని అన్నారు. అలాంటి శాఖ ఉద్యోగులు 11రోజులుగా సమ్మె చేస్తుంటే, ప్రభుత్వం మొద్దు నిద్రపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రములో ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. సీఎంకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దోచుకోవడం-దాచుకోవడం తప్ప వేరే ధ్యాసే లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి శాఖ ఉద్యోగి రోడ్డేకాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.

ప్రజా సంక్షేమమే మా లక్ష్యం : ఎమ్మెల్యే

తెలకపల్లి : ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడమే లక్ష్యం గా తాను పని చేస్తున్నానని బిఆర్ఎస్ కార్యకర్తలే నా బలం నియోజకవర్గ ప్రజలే నాబలగం అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలను ప్రజలకు చేరువ చేసేందుకు వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మండల పరిధిలోని గౌరారం నుండి పర్వతాపూర్, రాకొండ గ్రామాల నుండి తెలకపల్లికి పాదయాత్ర ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు మంగళ హారతులు, బోనాలతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు నన్ను



రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి పనులను చేశానని గౌరారం గ్రామంలో రూ.1కోటి 54లక్షల 64వేలతో గ్రామ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ భవనానికి రూ.20లక్షల, పల్లె దావకాన నిర్మాణంకు రూ.20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి హరిత సంక్షేమాన్ని రైతుల అభివృద్ధికి రైతు బీమా, రైతు బంధు ,ఆసరా పెన్షన్లు అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బైకానీ శ్రీనివాస్ యాదవ్ , ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, గౌరారం సర్పంచి జంబులు, ఎంపిటిసి జంగమ్మ, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఐటీయూలో స్కూల్ స్వీపర్ల చేరిక

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల స్వీపర్లు టీఎఫ్‌టీయూ కార్మిక సంఘం నుండి 90మంది కార్మికులు శనివారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల పక్షాన నిక్కచ్చిగా పోరాడుతున్న సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం సీఐటీయూ అన్నారు. దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉంచడంలో కార్మిక ఉద్యమాల ఐక్య పోరాటంలో కార్మిక సంఘాలను ఏకం చేస్తూ రాజీలేని పోరాటం చేస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ విధానాలు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కార్మిక వర్గాన్ని ఐక్యపరచడంలో ముందుందన్నారు. ఐక్యత పోరాటం నినాదంతో కార్మిక వర్గంలో వస్తున్న సమస్యలను ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తూ కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉంచడంలో సీఐటీయూ ముందుందన్నారు.



అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాల స్వీపర్లు సీఐటీ యూ చేస్తున్న పోరాటా లు ఐక్య ఉద్యమాల పట్ల ఆకర్షితులై కార్మికుల సమస్యల పట్ల నిక్కచ్చిగా నిలబడుతున్న సంఘం సీఐటీయూ ఉన్నందువల్లే మేమందరము సీఐటీ యూలోకి వస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో స్కూల్ స్వీపర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపైన రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహా య కార్యదర్శి పొదీల రామయ్య, స్కూల్ సూపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, అర్జున్, మముదలి, వెంకటయ్య కృష్ణ య్య, బాలయ్య, వెంకటమ్మ, రామేశ్వరమ్మ కృష్ణమ్మ, బాలస్వామి పాల్గొన్నారు

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల 4
ఆదివారం 27 ఆగస్టు 2023

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- హక్కుల పరిరక్షణ కొరకు సంఘటితం కావాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ అన్నారు. సిఐటియు జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాల మండల జిల్లా ముఖ్య కార్యకర్తల ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాలు నందు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ ,రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. తద్వారా కార్మిక హక్కులు కాలరాయడంతో పాటు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే దుర్మార్గమైన పరిపాలన కేంద్రంలో జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఆకలి పేదరికం నిరుద్యోగం మహిళలు పైన దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగి పోతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం పై చేస్తున్న దాడిని తిప్పి కొట్టాలన్నారు. దీనికి జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం సామాజికంగా రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి,వీవీ నరసింహ, జిల్లా నాయకులు అంజి ,నర్సింలు, వివిధ మండలాల నాయకులు తిమ్మప్ప, తిరుమల, జయన్న దేవదాసు, బీచుపలి, వెంకటేశు, పద్మ, చెన్నమ్మ ,సుజాత, లక్ష్మి ,నాగ ప్రమీల పాగుంటమ్మ వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్టెం నర్సిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ- క్రిష్ణా

బడుగు బలహీన వర్గాల అభివృదే ధ్యేయంగా పరితపించిన దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆశయ సాధనకు కలిసికట్టుగా కృషి చేద్దామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామ టైరోడ్ వద్ద ఉన్న నర్సిరెడ్డి విగ్రహానికి చిట్టెం రామ్మోహన్ రెడ్డి దంపతులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాగనూర్: మక్తల్ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి చిట్టెం నర్సిరెడ్డి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ లో ముంపునకు గురిఅయిన గ్రామాలు మాగనూర్ మండలలో ఉజల్లి గ్రామం, మక్తల్ మండలో సంగంబండ గ్రామం, మరియు గార్లపల్లి గ్రామాలకు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి నూతన ఇండ్ల పరిహారం డబ్బులు గాను ఉజ్జల్లి గ్రామానికి 13,34,59,200 సంగంబండ గ్రామానికి 11,98,91,000. గార్లపల్లి గ్రామానికి 1,19,40,400 దాదాపుగా టోటల్ అమౌంటు సుమారు 26,35,23,410 (ఇరవై ఆరుకోట్ల ముప్పై ఐదులక్షల ఇరవైముడువేల నాలుగువందల పదిరుపాయలు) మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఒప్పించి ఇచ్చామన్నారు. సీఎం కెసిఆర్ ని ఒప్పించి నిన్న రాత్రి జీవో ద్వారా డబ్బులను రిలీజ్ చేయించినందుకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మరియు సీఎం కేసీఆర్ వారికి మూడు గ్రామాల ప్రజలు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సెప్టెంబర్ 1న మహాధర్నా

నవతెలంగాణ-ధరూరు

మండలంలోని ఉపాధ్యాయుల నాయకులు సెప్టెంబర్ 1న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలం టూ పత్రికల ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్లో ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా టీఎస్ యూటీఎఫ్ చక్రధర్ తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని యూఎస్పీసీ చాలా సార్లు ప్రభుత్వానికి విన్నవించామన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదు కాబట్టి తప్పనిసరి పరిస్థితిలో మహాధర్నాకు పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయుల సంఘ నాయకులు తెలిపారు.

అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి

గట్టు : మండల పరిధిలోని ,గ్రామాలలోని ఉన్న అంతంపల్లి మల్లంపల్లి అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ కమలాదేవి సందర్శించారు అందులోనూ ఉన్న అరికాలను పరిశీలించారు పిల్లల హాజరు, స్టాకు, మెనూ, పరిసరాల పరిశుభ్రత లను పరి శీలించి సలహాలు సూచనలు తెలిపారు. పోషకాహారలోపం తో బాధ పాడుతున్న చిన్నారులు మరియు తల్లులపై శ్రద్ధ పెట్టాలని వారికీ తగు సలహాలు సూచనఇవ్వాలని వారిని నార్మల్ స్థితికి తీసుకు రావడానికి ఆరోగ్యాశాఖ సిబ్బంది తో కలసి గృహ సందర్శనలు చేయాలనీ సూచనలు తెలిపారు. ఓఆర్డబ్ల్యు లక్ష్మిదేవి తో కలసి మిషన్ వాసచల్య దరఖాస్తుదారుల గృహాలను దర్శించి వారి స్థితి గతు లను పరిశీలించారు అనంతరం కేంద్రాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షణ చూసుకోవాల్సిన బాధ్యత ఆయా, టీచర్ దని తెలిపారు.

బ్యాగులు, వాటర్ బాటిల్ అందజేత



మాగనూర్ :మాగనూరు మండలం వర్కూర్ గ్రామంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి వారి జయంతి సందర్భంగా వర్కూర్ గ్రామంలో కేక్ కట్ చేశారు. అనంతరం గ్రామ యువ నాయకుడు రామ కృష్ణారెడ్డి సొంత నిధులతో స్కూల్ పిల్లలకు దాదాపుగా ఒక్క లక్ష 30 వేల(1,30,000) రూపాయలతో 135 బ్యాగులు అదేవిధంగా 135 వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేసినటువంటి బ్యాగులు,వాటర్ బాటిల్స్ లను మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామలమ్మ, వాయిస్ ఎంపీపీ దూల తిప్పయ్య, జడ్పిటిసి వెంకటయ్య, మాగనూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే.యల్లారెడ్డి, వర్కూర్ గ్రామ సర్పంచ్ నిర్మల మల్లారెడ్డి, నేరడగం సర్పంచ్ అశోక్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవన భూమి పూజ

మరికల్ : మరికల్ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎం రాజు ఆధ్వర్యంలో శనివారము భూమి పూజ నిర్వహించారు .ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షల రూపాయలు, మంజూరు అయినట్లు తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ మహేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ పావని, పంచాయతీ ఏఈ వెంకటేష్, ఏపీవో చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ నరహరి, జి మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారాల పట్ల ఎక్కువ ఆసక్తి చూపాలి

గట్టు : మండలం మాచర్ల గ్రామ పరిధిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాల లో ఉన్న సభ్యులు వ్యాపారాలలో ముందుకు రావాలని వ్యాపారాల పట్ల ఆసక్తి ఉన్నవారికి యూనియన్ బ్యాంకు ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. అనంతరం వ్యాపారాలు ఉన్న మహిళలకు ఎంపీపీ విజయకుమార్ డిఆర్డిఏ ఉమాదేవి యూనియన్ బ్యాంక్ మేనేజర్ పార్థ్ వన్ చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షమీం బేగం, ఇబ్రహీం, ఏపిఎం భీమన్ సీసీ శివ, ప్రకాష్ జంపన్న మహిళా సంఘాల సభ్యులు గ్రామ సంఘం లీడర్లులు పాల్గొన్నారు

నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



నర్వ : నారాయణపట జిల్లా నర్వ మండలం కల్వాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ ఎంపీపీ జాయరాములు, వైస్ ఎంపీపీ వీనావతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో పల్లెల అభివృద్ధి వేగవంతమైందన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందరికీ అందేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం వికలాంగులకు 3016 నుంచి 4016కు పెంచిన పెన్షన్ ప్రొసెడింగ్‌లను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గవిని జ్యోతి కిరణ్, ప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నయ్య, మండల నాయకులు దండు అయ్యప్ప, శంకర్, హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గడ్డం నరసింహులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,, కల్వాల్ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ అంపయ్య, బీఆర్ఎస్ నాయకులు బి.ఆంజనేయులు, శ్రీనివాసులు, రాము, ఎం.అంజి, కల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి

- ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2023, రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 26, 27 ఆగస్టు, శని, ఆదివారలలో ఓటరు జాబితాలలో సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకునే కార్యక్రమం ఉందన్నారు. అందరూ బూతు లెవల్ అధికారులు తమ తమ పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. శనివారం ప్రారంభమైన కార్యక్రమాన్ని గట్టు మండలం మాచర్ల, ఆలూరు పోలింగ్ స్టేషన్ కేంద్రాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన సమాచారాన్ని ఇవ్వాలని, సవరణలో మార్పులు, చేర్పులు, ఏమైనా ఉంటే సంబంధిత ఫారం ద్వారా దరఖాస్తులు తీసుకోవాలన్నారు. గ్రామాలలో చనిపోయిన ఓటర్ల వివరాలను సేకరించి విచారణ చేసి తొలగించాలని (బీఎల్ఓ) బూత్ లెవల్ అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అందుకు క్షేత్రస్థాయిలో ఇప్పటికే అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. శనివారం అందుబాటులో లేని వారు ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి తమ పేర్లను ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

అలంపూర్ : 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని తహసిల్దార్ మంజుల శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటు హక్కుకై దరఖాస్తు చేసుకోదలచిన వారు బోనఫైడ్, ఆధార్ జిరాక్స్ ఫారాలను దరఖాస్తుతో జతపరిచి ఆయా గ్రామాల్లోని బీఎల్ఓలకు సమర్పించి ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అనేది ప్రధానమైనదని, మోదు చేయించుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

క్రిష్ణా : ఓటర్ లిస్టులో మార్పు, చేర్పులకు తుది అవకాశాన్ని ప్రతి ఓటర్ సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరిక్షణ కార్యక్రమంలో భాగంగా హిందూపూర్, ఖాన్ దొడ్డి గ్రామాలను సందర్శించి బీఎల్వో పనితీరులాను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గాను ఎన్నికల ఓటర్ లిస్టు సరి చేసుకోవడానికి చివరి అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి బీఎల్వో శ్రద్ధ వహించి తమ పరిధిలోని తుది ఓటరు లిస్టు నివేదిక ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో బీఎల్వోలు, గ్రామ నాయకులు శ్రీనివాసులు, తిప్పయ్య ఉన్నారు.

ఊట్కూర్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని పంచాయత్ కార్యదర్శులు బీఎల్ఓలు కోరారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దగ్గర, అలాగే మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు, అలాగే ఓటర్ లిస్టులో తప్పులు ఒప్పులు ఉంటే దరఖాస్తుల స్వీకరణ చేశారు. నూతన ఓటర్ల కోసం దరఖాస్తు స్వీకరణ చేస్తున్నారు. ఆయా కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమ రెడ్డి, సాయినాథ్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

కోస్గి : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బెక్క శ్రీనివాసులు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల, మున్సిపల్ కేంద్రం, నాచారం, చంద్రవంచతో పాటు 16పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు కొత్త ఓటర్ల నమోదుతో పాటు, ఓటరు కార్డులో మార్పులు చేర్పుల కోసం 19 వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఆగస్టు 27, సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల నమోదుతో పాటు మార్పులు చేర్పులకు దరఖాస్తులను సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫామ్ నంబర్-6ను, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు ఫామ్-8, కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోతే ఫామ్-7 పూర్తి చేసి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుభాష్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బుగ్గే సాబ్, హనుమంతు, అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

మరికల్ :మండల పరిధిలోని గ్రామ యువతీ, యువకులు ఆగస్టు శనివారం, ఆదివారం, సెప్టెంబర్ 2, 3వ తేదీ వరకు ఓటర్ నమోదు దినోత్సవం సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సునీత తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు, ఓటరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలలో అందుబాటులో ఉన్న బీఎల్ఓకు ఆర్ఐలకు, కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, బోనఫైడ్, ఒక ఫోటో, బూతు లెవల్ అధికారులకు లేదా voters.Eci.Gov.In వెబ్‌సైట్ లేదా voter helpline mobile app ద్వారా ఫారం నెంబర్ 6 నింపి ఓటరు నమోదు ఫారం నెంబర్-8 నింపి సవరణ చేసుకోవచ్చు, గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు, యువతి, యువకులు, ప్రతి ఒక్కరూ వివిధ గ్రామాల బీఎల్ఓకు, ఆర్ఐలకు, సహకరించాలని తహసిల్దార్ కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఓటర్ జాబితా ప్రత్యేక కార్యక్రమం జిన్నారం, ఎగ్లాస్పూర్, కన్మనూర్, బుడ్డే గాని తండా, గ్రామాలలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, బీఎల్ఓ గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు.

అయిజ : మండల కేంద్రంలో స్పెషల్ కంపిగండే పోలింగ్ కేంద్రాలు 90, 91, 99, 100, 101, 102, 103, 104, 105, 106, అన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ షహీదా బేగం విజిట్ చేసి అట్టి పోలింగ్ కేంద్రం లో మినిమం వసతుల గురించి బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాను పరిశీలించారు. అనంతరం ఉత్తనూరు, భూంపురం, ముగోనిపల్లి, తొత్తినోని దొడ్డి, సింధనూరు, కుట్కనూరు, గ్రామాన్ని సందర్శించారు. తహశీల్దార్, డీటీ వెంకటరావు, ఆర్ఐ మధు, తదితరులు ఉన్నారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..



నవతెలంగాణ-అలంపూర్

తెలంగాణ హరితహారంలో భాగంగా అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హృదయరాజు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హృదయరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యము చెంది, పర్యావరణాన్ని పరిరక్షిస్తాయన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సృజన, ఎస్.రాముడు, రామచంద్రయ్య, రఘువీర్ కుమార్, సుధారాణి, వెంకటరాణి, వేణుగోపాల్, ఎం.రాముడు, శ్రీనివాసులు, రాఘవేంద్ర, షైక్షవాలి, తిరుపాల్ పాల్గొన్నారు.

అయిజ : అయిజ పురపాలక సంఘం పరిధిలోని కర్నూల్ రోడ్ చింతచెట్ల దగ్గర గల వెంచర్‌లోని 10శాతం ల్యాండ్‌లో శనివారం ఒక్కరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న, కమిషనర్ గోల్కొండ నర్సయ్య నాటారు. కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, కౌన్సిలర్ శ్రీరాములు, వార్డు ఆఫీసర్లు, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

క్రిష్ణా : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కున్సి, హిందూపూర్, ఖాన్ దొడ్డి, గుడెబల్లూర్ ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 9వ విడత హరితహారంలో భాగంగా ప్రభుత్వం కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సందర్భంగా ప్రతి గ్రామలో నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచులు జయలక్ష్మి, తిప్పయ్య, లక్ష్మీనారాయణ, గజ్జి మహాదేవమ్మా, కార్యదర్శినరసింహరెడ్డి, శివకుమార్,టిఏ బాలరాజ్ పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులో శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. మండల పరిధిలోని ఎర్గట్ పల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్ ఆధ్వర్యంలో కూలీలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో ఒకేరోజు దాదాపు 18 400 మొక్కలు నాటామన్నారు. ఆయా కార్యక్రమంలో జడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంపీడీవో రమేష్ కుమార్, ఏపీఓ శ్రీనివాస్, ఎంపిఓ లక్ష్మి నరసింహ రాజు, ఉప సర్పంచ్ హిబాద్ తుల్ రహిమాన్, ఆప్షన్ నెంబర్ షాబ్బు పాల్గొన్నారు

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్రం మొక్కలు నాటేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని వన్డే ఒక కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యనిర్వాణ అధికారి ముసాయిదా బేగం అన్నారు. శనివారం మానపాడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, ఉపాధి సిబ్బంది, సర్పంచు హైమావతి, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పెంపకాన్ని చేపట్టాలని పుట్కూరు ఎంపీడీవో రమేష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని పల్లె ప్రకృతిని సందర్శించారు. అనంతరం గ్రామంలోని ముస్లిం స్మశాన వాటిక దగ్గర మొక్కలు నాటారు. అలాగే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణంపై సంపూర్ణ అవగాహన కల్పించుకుని పర్యావరణాన్ని రక్షించాలన్నారు. దీని ద్వారా మీ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, ఎంపిఓ లక్ష్మీ నరసింహరాజు, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.





అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-అయిజ

మండల పరిధిలోని మూగోనిపల్లి, మల్లంపల్లి, అంతంపల్లి గ్రామాలను శనివారం సీడీపీఓ కమలాదేవి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లల హాజరు, స్టాకు, మెనూ, పరిసరాల పరిశుభ్రతలను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. పోషకాహారలోపంతో బాధపడుతున్న చిన్నారులు, తల్లులపై శ్రద్ధ పెట్టాలని వారికీ తగు సలహాలు సూచనలు ఇవ్వాలని వారిని నార్మల్ స్థితికి తీసుకు రావడానికి ఆరోగ్యా శాఖ సిబ్బందితో కలసి గృహ సందర్శనలు చేయాలనీ సూచించారు. కేంద్రాలకు వచ్చే స్టాక్ నాణ్యత పరిశీలించిన తర్వాతనే తీసువాలని నాణ్యతలో ఎటువంటి తేడాలు ఉన్నా తీసుకోరాదని హెచ్చరించారు. ఓఆర్డబ్ల్యూ లక్ష్మిదేవితో కలసి మిషన్ వాసచల్య దరఖాస్తుదారుల గృహాలను దర్శించి వారి స్థితి గతులను పరిశీలించారు. కేంద్రాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షణ ఆయా, టీచర్లకు తెలిపారు. సీడీపీఓ వెంట ఓఆర్డబ్ల్యూ లక్ష్మిదేవి పాల్గొన్నారు.

బడి బయట పిల్లలు బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంబీఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంవీఏ ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సాయికుమార్ మాట్లాడుతూ గుర్తించాలన్నారు అదేవిధంగా గుర్తించిన వారిని వారి వారి గ్రామాలలోని పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. అలాగే పాఠశాలలో రిమీడియల్ విద్యా సామర్థ్యలను పెంచాలని అట్లాగే గ్రామంలో డ్రాపౌటు పిల్లల్ని గుర్తించి బడికి పంపే విధంగా పిల్లలతల్లిదండ్రులకు అహగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కోండరేడ్డి, గట్టు మండల ఎంబీఎఫ్ కార్యకర్తలు అమరేష్, నరేష్, వీరేష్, ఫాతిమా, వెంకటేశ్వరి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ తెరిసా జయంతి

నవతెలంగాణ-మరికల్

మండల కేంద్రంలోని మదర్ తెరిసా జయంతి శనివారము సాకలి బుచ్చన్న రాజా మణెమ్మ ఆధ్వర్యంలో మదర్ తెరిసాకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కె.గోవర్ధన్ హాజరయ్యారు. సర్పంచ్ గోవర్ధన్, సురిటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మదర్ తెరిసా చేసిన సేవలను సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మాతృమూర్తి మదర్ తెరిసా అని కొనియాడారు. అనంతరం పేదలకు అరిటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్.రాములు, రామస్వామి, సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ సీమ గోపాల్, వార్డ్ మెంబర్ రామకృష్ణారెడ్డి, బాలకృష్ణయ్య, సీమ రాజు, ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలి: సీఐటీయూ



ఊట్కూర్ : ఆశలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు అమలు చేయాలని ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్‌కుమార్‌కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆశా వర్కర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పీఆర్సీ కమిటీ నివేదిక ప్రకారం కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని, పీఆర్సీ నివేదికలు చెబుతుండగా, ఆశ వర్కర్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చేయించుకుంటుందన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణలో అత్యంత దారుణంగా ఆశాల పరిస్థితి ఉండడం విచారించదగ్గవిషయమన్నారు. పనికిబట్టి పారితోషకం పేరుతో ఆషాలను వివిధ సేవల్లో ఉపయోగించుకుంటూ టీఏలు, డిఏలు అమలు చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా పనిచేయించుకోవడంతో ఇస్తున్న పారితోషికం కూడా సగానికి పైగా జిరాక్స్‌ల కొరకు, వివిధ మీటింగ్‌ల సందర్భంగా, కేసులను ఆస్పత్రులకు తీసుకుపోయిన సందర్భంగా ఖర్చౌతున్న పరిస్థితి ఉందన్నారు. ఆశాల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం అమలు చేయాలని వివిధ సర్వేల సందర్భంగా ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులను అప్పజెప్పొద్దన్నారు. ఐదు సంవత్సరాలు పెండింగ్ డ్రెస్సులను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బి.నారాయణ, ఆశా నాయకులు జైనాబి, బాలమణి, సబెర, ఉమాదేవి, ఆకాశవాణి, పద్మ, శారద పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆశా కార్యకర్తలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రావమ్ మద్దతు తెలిపారు. ఆశాలకు రిటర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్ష రూపాయలు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.10లక్షలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబుద్ధమైన సౌకర్యాలు కల్పించాలని తదితరు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం తహసిల్దార్ కార్యాలయం అధికారి సురేష్ కుసమర్పించారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ల జిల్లా అధ్యక్షురాలు బాలమణి, భాగ్యమ్మ, ఉమ, రాధిక, నర్సమ్మ, విజయలక్ష్మి, అంజమ్మ, రాధిక, కృష్ణవేణి, జయమ్మ పాల్గొన్నారు.

అలంపూర్ : ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అలంపూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ మంజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు వేతన సంబంధం లేని పనులు చేయించుకొని వెట్టి చాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గత 9 సవత్సరాల కాలములో ఫిక్స్ వేతనం అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ఆశాలకు రూ.18వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు నాగేశ్వరమ్మ, పద్మ, విజయమ్మ, రేణుక, అంజలి, చంద్రకళ, సుజాత, శ్యామల, మేరీ, భారతి, చిట్టెమ్మ పాల్గొన్నారు.





మరికల్ : మండల కేంద్రంలో ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరుతూ శనివారం మరికల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు, కాశప్ప మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనంగా రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు కాశప్ప, విజయలక్ష్మి, రాజేశ్వరి, అనురాధ, భారతి, సుజాత, సులోచన పాల్గొన్నారు.

క్రిష్ణా : ఆశా కార్యకర్తల వేతనాలను పెంచి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు ఆశా కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం తహసిల్దార్ దయాకర్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సుమంగళి, శోభ, మహాదేవమ్మా, మల్లమ్మ, సుమిత్ర, పద్మావతి, పావని, లక్ష్మి, సంతోషమ్మ, గోవింద్ పాల్గొన్నారు.

మగనూర్ : మండలంలో ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరుతూ శనివారం మాగానూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆశా కార్యకర్తలను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు, ఆశాల యూనియన్ అధ్యక్షులు శాంతమ్మ మాట్లాడారు. ఆశాలకు రిటర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.10లక్షలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబుద్ధమైన సౌకర్యాలు కల్పించాలని తదితరు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం తహసిల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సావిత్రమ్మ, సత్యమ్మ, పారిజాత, కే.అంజమ్మ, బి.అనిత, బంగారమ్మ, అనంతమ్మ, ఆశమ్మ, బలమని, గోవింద్ పాల్గొన్నారు.